# 301

"యేసు – నేను లోకమునకు వెలుగైయున్నాను; నన్ను వెంబడించువాడు
చీకటిలో నడువక జీవపు వెలుగు గలవాడై యుండను"    యోహాను 8:12

పల్లవి:ఆత్మదీపమును వెలిగించు - యేసు ప్రభో - ఆత్మ దీపమును

1. మార్గంబంతయు చీకటిమయము
స్వర్గనగరికి మార్గంబెటులో
సదయా నీవే నను పట్టుకొని
సరిగా నడుపుము - ప్రేమ పథమున॥ఆత్మ॥

2. వసియించుము నా హృదయమునందు
వసియించు నా నయనములందు
వసియించు నా నయనములందు
అన్నియు నిర్వహించు చున్నావు
నన్నును నిర్వహించుము ప్రభువా ॥ఆత్మ॥

3. కలుషాత్ములకై ప్రాణముబెట్టి
కష్టములంతరింపజేసి
కల్వరి సిలువలో కార్చిన రక్త
కాలువయందు కడుగుము నన్ను ॥ఆత్మ॥